# ఓ పనైపోయింది, బావా!

పరుగులాంటి నడకతో స్కూల్ చేరాడు శంకరం మాష్టారు. అప్పటికే ప్రార్థన అయిపోయింది. పిల్లలందరూ క్లాస్‌రూమ్స్‌లోకి జొరబడుతున్నారు. అటెండెన్సులో సంతకం పెడుతుంటే చిన్న సకిలింపులాంటి శబ్దం వినిపించింది. అదెవరిదో తెల్సు శంకరంకి. ఖాతర్ చెయ్యకుండా క్లాసుకెళ్ళిపోయాడు.

అవి పందొమ్మిదివందల అరవై రోజులు. అప్పటికింకా టెన్‌ప్లస్‌టూ రాలేదా స్కూల్‌కి. అక్కడ అక్కడా వస్తే రావచ్చు. బిఏ అయిందనిపించి బియీడీ కంప్లీట్ చేసి గవర్నమెంటు హైస్కూల్లో జాబ్ సంపాదించేడు శంకరం.

అది చిన్న టౌన్ షిప్. బాగానే వుంది. లేటు చేయకుండా, వచ్చిన సంబంధాన్ని తిరగ్గొట్టకుండా, బుర్రూపేసేడు. లక్షణంగా ఓ ఇంటివాడైపోయాడు. ఓ పనైపోయిందనుకున్నాడు.

పది సంవత్సరాలు ఒకే క్లాసుకి పాఠాలు చెప్పన్నాడు. శంకరం గారెవరంటే ''ఓహో! ఆయనా, ఇంగ్లీషు మాష్టారనే వారు'' టక్కున.

అయితే ఓ చిన్న బై ఆర్డర్ ఇష్యూ చేయడమైనది. శంకరంని డీగ్రేడ్ అనండి మరింకేమైనా అనండి. స్కూల్లోవున్న నాలుగు ఫోర్తుఫాం డివిజన్లకి ఒకే ఒక్క ఇంగ్లీషు టీచర్. అతనే శంకరం మాష్టారు.

అతను స్కూల్‌కి రావడంలో ఏనాడు పంక్చువాలిటీ చూపించడు. వెళ్ళేటప్పుడు మాత్రం చూపిస్తాడు. సాయంత్రం వాచీ చూడక్కరలేదు శంకరం క్లాసులో లేకపోతే టైమైందని ఘంటాపథంగా చెప్పొచ్చును. కాస్త మతిమరుపు. ఏం అన్నా అట్టే పట్టించుకోకుండా దులిపేసుకుంటాడు.

ఒకరోజు ఆదరా బాదరాగా స్కూల్ చేరేడు. అప్పటికే అరగంట లేటు. హవాయి చెప్పులు హరీమంటే కొత్త చెప్పులకోసం నాలుగు షాపులు తిరిగి, ఆఖరికి, తెగించి బాటాతో ఎనభైకి కొనిరావడంతో అరగంటే లేటైంది.

స్కూలంతా నిశ్శబ్దంగా వుంది. క్లాసుల్లో పాఠాలు చకచకమంటున్నాయి. అయినా శంకరం అటెండెన్సు కోసం వెళ్ళేడు. రిజిస్టర్ ప్రిన్స్‌పాల్ దగ్గరకు చేరిపోయింది. వీడేం చేస్తార్లే అనుకుని సంతకం పెట్టబోయేడు లోనకెళ్ళి.

ప్రిన్స్‌పాల్ రిజిస్టర్ని వెనక్కులాగాడు. చేతిటైం చూపిస్తూ గోడగడియారంతో టాలీ చెయ్యమన్నాడు. సియల్ అప్లై చెయ్యమన్నాడు అరగంట లేటుకి.

''ఇదిగో చూఁడ్రా వెధవాయ్, నేను సీనియర్ మోష్టుని. ఆ మాత్రం లేటుకి సియల్లా? రిజిస్టరిటువ్వు'' అంటూ రిజిష్టర్ లాగేసి సంతకంపెట్టి వెళ్ళిపోయాడు.

వీడికి మరియాదా కూడాను, అమ్మమ్మా నన్నే అడ్డుపెడతాడా. వీడికి మర్యాదా యివ్వను. ఎందుకంటే సాక్షాత్తూ మా బావమరిదే. నన్ను మాట్టేసి, నామీంచి అడ్డదారిలో వెళ్ళి పెద్ద కుర్చీని ఆక్రమించేడు. అమాంతంగా ఆటంబాంబుని కనిపెట్టినట్లు ఈ స్కూల్‌ని జూనియర్ కాలేజీ చేసేసి, అంటే టెన్‌ప్లస్‌టూని యాడ్ చేసి ఇదిగో ఈ బుర్రతిరుగుడు పెద్దమనిషిని ప్రిన్స్‌పాల్‌గా నా నెత్తిమీదకెక్కించారు. అమ్మమ్మా, ప్రతీదానికీ అడ్డుపుల్లేనా. చూస్తాను, వీడూ, వీడి గొప్పాను. థర్డీ ఇయర్స్‌కే ప్రిన్స్‌పాల్ నయ్యానని చాలా ఇదైపోతున్నాడు. అదీ చూస్తాను. కుర్చీ సర్దుకుని పాఠం మొదలుపెట్టేసరికి పన్నెండైంది!

నాలుగురోజుల తరువాత యథాప్రకారం లేటుగా స్కూల్ చేరి సంతకం అటెండెన్సు రిజిష్టర్‌లో పెట్టి వెనుతిరిగేడు. సకిలింపు శబ్దం వచ్చింది. ఫాలోయింగ్ రిమార్క్. 'క్యాట్స్ రన్ ఫాస్ట్' అని.

క్లాసులో కూచొని దానర్థం లాగేడు. అంటే పిల్లులు జోరుగా పరిగెత్తుతున్నది సామాన్య మీనింగ్. నేను

నిప్పల రామలింగస్వామి

లేటుగా కదా వచ్చాను. అయితే ఇలా రిమార్క్ పాస్ చేసేదేమిటి? ఓహో, పిల్లిలా చప్పుడు చెయ్యకుండా దూరేనని కాబోసు, వీడి పిండాకూడు. ఏం గీరో అనుకొని బుర్రతిరుగుడు వెధవ అనుకుని ఇంగ్లీషు గ్రామర్ చెప్పడం మొదలుపెట్టాడు.

సింగిలర్ ప్లోరల్ వాడినపుడు వెర్బ్‌లా వుండాలని చెప్తున్నాడు. థర్డ్ పరసన్ సింగిలర్ అయితే వెర్బుకి 'ఎస్' తగిలించాలని, ఉదాహరణకి- 'హి కమ్స్ లేట్' అనాలి.

అదే ఫ్లోరలైతే వెర్బుకి 'ఎస్' తగిలించక్కరలేదని, ఉదా: 'దే కం లేట్' అనాలని, బోర్డుమీద ఫ్లోరల్‌కి పుస్తకంలో చూసి 'దె హంట్స్ టు ప్లే' అని థర్డ్ పర్సన్ ఫ్లోరల్‌కి కూడా 'ఎస్' తగిలించి రాసేసేడు.

అదే సమయంలో ప్రిన్స్‌పాల్, సుదర్శనరావు లోపలికొచ్చి చూసి, చికాగ్గా వచ్చి, శంకరం చెవిలో నానా తిట్లూ గూబదిరేలా తిట్టేసి, ఆఖరి అస్త్రంలా ''బీకేర్‌ఫుల్ యిన్ ఫూచర్'' అని వార్నింగిచ్చి వెళ్ళిపోయాడు.

పిల్లలందరూ గుసగుసలు. సైలెంటు నవ్వులు. శంకరంకి తలతీసినంత పనైపోయింది. బుర్రెత్తలేక టేబిల్‌పై తలొంచాడు. ఏదో సుద్ద ముక్క పొరపాటో నా మతి మరుపో అని సర్దుకుపోవాలిగానీ, నాకు తెలియని తిట్లు తిట్టేసి పైగా వార్నింగ్. ఎంత ప్రిన్స్‌పాలైతే మాత్రం, నా సర్వీస్ చూడ్డా? ఛీ... ఛీ... అదే చూద్దాం. రాడా ఇంటికి' అనుకుని పుస్తకం చేత్తో పట్టుకుని టైం అయిందని ఇంటిదారి పట్టాడు శంకరం.

హవాయి చెప్పులు పాదాల్తో విసిరాడు గోడవారకి. బాత్‌రూంలో దూరి బయటకొచ్చి గదిలో కూర్చున్నాడు. అప్పటికే అప్పా తమ్ముడూ ఏదో చెప్పుకుంటూ పగలబడుతున్నారు. ఈ వెధవాయ్ వాళ్ళక్కతో ఆ బృహత్తర విషయాన్ని చెప్పేవుంటాడు. అందుకే పగలబడి నవ్వుతున్నారు.

చిన్న దగ్గు దగ్గేడు. మరో నిముషంలో నీలవేణి కాఫీ తెచ్చింది. సుదర్శనరావు గోడమీద ఫోటోలు చూస్తు

## వలలో చేపలు

రాత్రి కేబుళ్ళన్నీ గాఢనిద్రపోతున్నాయి
టిఫిన్ కారియర్స్ బిజీ... బిజీ...
బస్ పాస్ ఎక్కడో... వెదుకులాట
అసలు వెదకాల్సిన వస్తువుల జాబితా
కొండవీటి చాంతాడంత!
అనుక్షణం ప్రతి ఇల్లు మోగించే
అలారం గంటల ముందు
అంతర్జాతీయ సమస్యలేపాటివి?
ఎస్.ఎం.ఎస్.లు
కలిపేదెవరినో...
విడదీసేదింకెవరినో!
అమ్మాయి చూపులు
ఏ బాల్కనీకి చిక్కుకున్నాయో!
పార్టీలు, పిక్నిక్‌లు, ఎక్స్‌ట్రా క్లాసులు
ఈ ప్రయాణాలు ఏ గమ్యానికో!
వయసు సంకేతాలు
మిస్డ్‌కాల్స్‌గా మారుతున్న వేళ
లక్షల అస్త్రశస్త్రాల ముందు
ప్రతి నవ్వు ఓడిపోయే విజేత!
ఈ మెయిల్స్, ఇంటర్‌నెట్ చాటింగ్స్
అన్‌లిమిటెడ్ టాక్ టైమింగ్స్‌గా
అనువాదమౌతున్నప్పుడు
బలవంతుని ముందు
బలహీనుడు మోకరిల్లాల్సిందే!
ఇన్నిన్ని వలల మధ్య
అమాయకపు చేపలెలా బతకాలి?
ఆలోచనలకందితే మీరే చెప్పండి...

డా|| సి.భవానీదేవి

## మా ఊరి ముచ్చట్లు

పచ్చ పచ్చగా
పరచుకున్న పచ్చని పైరు
పరవశాన ప్రవహించే
చల్లని సెలయేరు
చుట్టూ ఆవరించిన
ఎత్తైన గిరుల తీరు
మధ్యలో మధురానంద
మకరందాలు చిందించే
చక్కనైన 'మా ఊరు'
సర్వాంతర్యామి ఆశీస్సులు
సూర్యకిరణాలై కురిసినట్లు
దేవదేవుని మేలుకొలుపు
గుడిగంటలు మోగినట్లు
సుప్రభాత రాగాలతో
జనులంతా మేలుకున్నట్లు
విస్తరించినంతమేర
చల్లని నీడనిచ్చే చెట్లు
శ్రావ్యంగా శ్రమసౌందర్యాన్ని
వినిపించే పనిముట్లు
అలసిన తనువుకు
సేదతీర్చే చెరువుగట్లు
అందరి క్షేమంగోరి
చేసుకునే కట్టుబాట్లు
వరాలనందించే
పెద్దల ముచ్చట్లు
సంబరాల మ్రోగే
కన తప్పెట్లు
పండుగల్లో పసందైన
పిండివంటల బొబ్బట్లు
అప్పుడప్పుడు
కోడిపందాల కుంపట్లు
కష్టసుఖాలను పంచుకునే
పసిడి మనసుల
పడుచు జట్లు
చాటుమాటున సాగే
బావా మరదళ్ల
సంసార అగచాట్లు
హాస్యం లాస్యమాడగా
సందర్భానుసార
సరసశృంగార తిట్లు

53

న్నాడు. శంకరంకి పట్టరాని కోపం వచ్చేసింది.

ఆపుకోలేక ''ఆఁ, చూసావులే ఫోటోలు, నా పక్క చూడు'' అన్నాడు బావమరిది నుద్దేసించి.

''పిల్లనిచ్చుకున్నాం. గౌరవం, మర్యాదా పాటించాలని తెలీదా. ఏదో పొరపాటున చిన్న మైనర్ తప్పు దొర్లిపోయింది. ఆ మాత్రం దానికేనా గూబపగిలిపోయేలా నానా తిట్లూ తిట్టేసి, పైగా వార్నింగిస్తావా. అవును బాబు బాడ్ టైం. ఏ పందో, ఎలకో తోక తొక్కేసి అదృష్టం వరించి ప్రిన్సిపాల్‌గాడివైపోయావు. పదేళ్ళబట్టే మగ్గిపోతున్నాను. అదే క్లాసు, అదే జీతం. గొర్రెతోకంటారే, అది పెరగదు, తరగదు. అదే నా పరిస్థితి.

పైగా ముప్ఫైఏళ్ళకే ప్రిన్సిపాల్నయ్యావని మహా తల

బిరుసు. వయస్సునూ, సర్వీసునూ చూసైనా సర్దుకోక, గుంట వెధవల ముందు నా పరువు తీస్తావా. అంతలా డీగ్రేడ్ చెయ్యకూడదు. నా ఖర్మకాని పదేళ్ళైనా నాకు ప్రిన్స్‌పాల్ ఇవ్వలేదు. నీ కండకావరం నా ముందు పజ్జె య్యదు. నా సంగతి నీకు తెలుసును. ఇంకా తెలియ చేస్తాను?'' శంకరం కోపంతో వూగిపోయాడు బామ్మ ర్దిమీద.

''అక్కా బావకి వేడి చేసినట్లుంది. నిమ్మకాయ మర్దనా చెయ్యి'' అన్నాడు నవ్వుతూ సుదర్శనం.

''వేడేమిట్రా...?'' నీలవేణి తమ్ముణ్ణి అడిగింది తెలియనట్లు చిన్న నవ్వుతో.

''ఇందాకా ఏదో చెప్పానే దానిమీద అగ్గిమీద గుగ్గిలం జల్లినట్లు మండిపోతున్నాడు. అందుకే నిమ్మకాయ మర్దనా చేయమంటున్నాను'' అటు తిరిగిపోయి నవ్వు తున్నాడనేసి సుదర్శనం.

''అదా సంగతి. అయినా మేష్టార్లే పిల్లలకు తప్పులు చెప్తుంటే వాళ్ళేం వృద్ధిలోకొస్తారూ?'' ఆజ్యం పోసింది నీలవేణి.

''అవునే మేమే పిల్లల్ని పాడు చేస్తున్నాం. వచ్చాడుగా ప్రబుద్ధుడు నీ బ్రదరూ, వాడు బాగుచేస్తాడులే.

''వాడిమీద కోపం నా మీదెందుకు చూపిస్తారు?''

''అవునే ఎవరిమీద కోపం జూపిస్తే ఎందుకూరుకుం టారు. అనండి... అనండి. బాడ్ టైం''

''అక్కా నేనొస్తా...'' వెళ్ళిపోయాడు సుదర్శనం.

❖ ❖ ❖

''ఇంగ్లీషు మాష్టారు శంకరం గారు బాగా ఇంగ్లీషు చెప్తారని ప్రిన్స్‌పాల్ గారితో వీజింగ్ మాస్టారంటుంటే విన్నాన్రా. అనవసరంగా శంకరం మాష్టార్ని అవమానిం చేం'' ఫిఫ్తుఫారం అబ్బాయి మిత్రుడితో చెప్తుంటే పక్కనుంచి పోతున్న శంకరం చెవిని పడిందామాట.

ఆకరికి వీజింగ్ మాష్టర్‌కి కూడా నా ధాటి తెల్సును. ఆఫ్టరాల్, ప్రిన్స్‌పాల్ గాడికి తెలియకపోతే నష్టం ఏమొచ్చె. ఉబ్బిపోయాడు.

శంకరం ఆ మాటతో, తప్పులు పట్టలేకపోయాడీ ప్రిన్స్‌పాల్ గాడు. అడ్డదారిలో కుర్చీ ఎక్కేస్తే సరా? నా గురించి స్కూలంతా ఏకధాటిగా చెప్పుకుంటున్నారు నా టీచింగ్ పవర్ని. మీసాలమీద చెయ్యవేసాడు. అక్క డేం వుంది. సోమవారం కళ్యాణంలో మరక మిగిల్చింది.

ఛ! మీసాలుండాలి. ఏ ఛాలంజికైనా మగవాళ్ళు మీసాలు దువ్వుతారు. అదో లాంఛనం ఆఖరికి ఏ ఆడది కూడా చూడదు. తనతోనే జమకట్టేస్తుంది. మీసాలు పెంచాలి. 'పెంచుతాను'.

❖ ❖ ❖

ఈలవేస్తూ గుమ్మం ఎక్కేడు శంకరం. అది విన్న నీలవేణిలో హుషారెక్కువైంది. సంగతీ, సమాచారం హు రుచిగా వుంటుందనుకుంది. తిన్నగా వచ్చి తన ఘనకార్యం చెప్పి మీసాలు మీదికి చేతిని పోనిచ్చాడు.

మూతి తిప్పి వయ్యారంగా డ్యాన్సు చేసి నాలిక బయటపెట్టి వెక్కిరించింది. దీనర్థం శంకరంకి కరతలా మలకమే.

'వీడేంటి ఇంగ్లీషు పాఠాలు అదరగొట్టడమేంటని దానర్థం. ఇంత షార్పైన ఇన్ఫర్‌మేషన్ చెప్తే మూతి తిప్పి, డ్యాన్సు చేసి నాలికను చూపుతుందా? అయితే కాసుకో అనుకున్నాడు.

''వెధవ కాఫీ చల్లగా ఐస్‌లా వుంది. ఛీ...ఛీ! కష్టపడి వచ్చిన మొగుడికి ఇలా ఇవ్వడమా? మర్యాదా, మన్ననా లేని మనుషులు. టూట్... టూట్.. అనేసి పెరట్లో వున్న జాంచెట్టుకింద రాతిమీద కూర్చుని చెట్టుమీద వాలిన

(52) గోధూళిలో సంధ్యవేళ
ఇంద్రధనుస్సు మెరిసినట్లు
చక్కని చిక్కని చల్లలో
కమ్మని అమ్మ మనసున్నట్లు
ఇప్పటికి 'మా ఊరు'
కన్నతల్లి తీరు
కల్లా కపటమెరుగనిది
మా పల్లెటూరు
ఏ దేశమేగినా
ఎందు కాలిడినా
మరచిపోయేదెట్లు
మరపురాని
మా ఊరి ముచ్చట్లు

ఎస్.ఎం.సుభాని

చిలకల్ని చూస్తున్నాడు.

అప్పుడే వాటి జత గోరింకలు వచ్చి వాలి సరసాల్లోకి దిగినట్లు అరుస్తూ ముక్కులమీద ముక్కులు పెడుతూ చిలకా గోరింకలాట ఆడుకుంటున్నాయి. శంకరం బాధ పడలేక పారిపోయిన ఓలే కథని మళ్ళీ పుట్టే ఆశుకవిత్వం లాంటిది ఆలపించాడు. ప్రకృతి సౌందర్యానికి మైమరచి పోయి, టెంపరంగా పెళ్ళాన్ని కూడా మరచిపోయి అందుకున్నాడు.

''చిలకనైనా కాబోతిని నా ఆశ తీరగా...'' అంటూ రాగాలు తీశాడు. నీలవేణి విని నవ్వుకుంది.

తనువమాత్రం తక్కువదాన్నా, పాత సినిమా పాటందుకుంది. ''ఏం మగాళ్ళేం మగాళ్ళు, మాటజూస్తే కోట దాటు సరసానికొస్తే చతికిలబడుదురేం మగాళ్ళేం మగా...'' నవ్వాపుకుంటూ పెనిమిటికి వినబడేలా లాగింది పాటని.

''పాడవే పాడు. నీ వేడి దించనా...'' లోపలికొచ్చి అన్నాడు శంకరం.

''అదేంటి నామీద కస్సుమంటున్నారు. చూస్తూనే వున్నాను. ఇందాకటి నుంచి. ముక్కుచీది, కళ్ళు తుడుచుకుంటూ ఏడుపు మొహం పెట్టింది. మీరేదో ఇంగ్లీషు పాఠం దంచిచెప్పేరని, అందరూ మిమ్మల్ని పొగిడేస్తున్నారని, మా తమ్ముడు చెప్పాడు. మీ ముందు చెప్పకపోయినా అందరి మేష్టార్లతో మా తమ్ముడు మిమ్మల్ని శ్లాఘించాడు. దానిమీదే మిమ్మల్ని అభినం దించడానికి నేను సిద్ధంగా వుంటే నన్నే ఏవేవో అంటున్నారు''

''ఏడిసారు... వాడా నన్ను శ్లాఘించడమా. దానికి నీవు 'తధిగిణతోం' అని మద్దెల దరువా. పోండే. మీరు నన్ను మెచ్చడం ఏంటి నా కర్మగానీ''

''మీరు ఎప్పుడు నమ్మారులెండి నన్ను. ఇందండి వేడి కాఫీ, తాగేసి వెళ్ళండి అవతల మా తమ్ము డొచ్చాడు''

''ఏడిసాడు. రాకేం చేస్తాడు. గ్లాసు విసిరి, మూతి తువ్వాల్తో తుడుచుకుంటూ...''

''నమస్కారం రా ప్రిన్స్‌పాల్ గారూ...''

''ఆ పెట్టిందేదో తిన్నగా, మర్యాదగా పెట్టొచ్చు కదా. మధ్యన ఆ 'రా' ఏంటి?''

''ఏడిసేవ్.గానీ వచ్చిన పని చెప్పు?''

''చెప్పకపోతే, పొమ్మంటావా?''

''అదిగో, ఆ అడ్డసదాళ్ళే వెయ్యొద్దంటాను. చెప్పు''

''నీ మంచికి చెప్దామన్నా నీకు చిరాకే బావా''

''నా మంచికా? చేసేవులేవోయ్ మహా మంచి. బొడ్డూడని గుంటల దగ్గర నా పరువు తీసేవు. ఇంత కన్నా మంచి ఇంకేం వుంది?'' శంకరం క్రోధంగా మొహం పెట్టాడు.

''అక్కడ అలా అనకపోతే నా పరువేంగానూ?''

''బావ కాబట్టే ఏం అనలేదు. ఇంకోరైతే చెడా, మడా వాయించేద్దుడీ ప్రిన్స్‌పాలూ అనుకోరు. అందుకే చిన్న డోసిచ్చాను''

''అది చిన్నదా, సంవత్సరాల తరబడి మంచంలో పడివున్న రోగికెంత ఘాటైన డోసిస్తారో, అంతకన్నా అటో ఇటో పెద్దదే ఇచ్చావు. నేను కాబట్టి తలెత్తుకుని తిరుగుతున్నాను''

''అయినా ఇంత యక్స్‌పీరియన్స్ పెట్టుకుని అంత బండబూతులా రాస్తావు. ఛ!...''

''నా కర్మకాలి నీ చేత దొబ్బులు తిండానికి రాసాను''

''అయిందేదో అయిపోయింది. ఇంక చల్లబడు. అయినా వీజింగ్ మాష్టారి చేత దండోరాలా నీ గొప్ప తనం చాటింపు వేయించాను. అదంతా మాసిపోయి, గొప్ప ఇంగ్లీషు మాష్టారివైపోయావు. కీ॥శే॥ సర్వేపల్లి రాధాకృష్ణగారు కూడా నీలా టీచింగ్ చెయ్యలేరని కామెడీ అంతా చెవులు కొరుక్కుంటున్నారు తెలుసా?''

''ఒరే సుదర్శనం ఈ వంకాయ కబుర్లు మాని, తెచ్చిన మంచేంటో చెప్పు ముందు''

''నువ్వు చెప్పనిస్తేనా. అయితే విను. నీ పెండింగు ఇంక్రిమెంటు శాంక్షన్ చేయించాను. తెలుసా?''

''ఏమండోయ్, ఇలా వస్తారా?''

''వెళ్ళు అక్క పిలుస్తున్నట్టుంది''

''ఏవిటే నీ గోల...?

''తమ్ముడు చెప్తుంటే విన్నాను. ఐదేళ్ళనుండి పెండింగులో పడివుంది మీ ఇంక్రిమెంటు. దాన్ని బయటకు లాగి శాంక్షన్ చేయించాడు తమ్ముడు. ఎవరు చేస్తారు? దానివల్ల మనకి కనీసం ఏడెనిమిది వేలైనా ఆరియర్స్‌తో వస్తాయి. వాడితో ఏ గొడవ పెట్టుకో కుండా అన్నిటికీ ఎస్సెస్ అనేయండి. తింగర మను షులు కాబట్టి పిలిచాను దీనికే. ఇక వెళ్ళండి'' అంది మెల్లిగా నీలవేణి.

''అబ్బబ్బా. ఏం సలహా ఇచ్చావే. అందుకే కాబోసు అన్నారు 'కరణేసు మంత్ర'ని మిమ్మల్ని'' నీలవేణి బుగ్గని తడుముతూ నవ్వుకుంది.

''ఆఁ... ఏవిట్రా నువ్వన్నది. విత్‌హెల్డ్ అయినా

ఇంక్రిమెంటుని బయటకు లాగి శాంక్షన్ చేయించావా. ఎంత దుష్టుడివైనా ఇదో మంచి పని చేశావు. చాలా సంతోషంరా. అయినా దీనివెనకాల నీ లాభం ఏవిటో?'' శంకరం దీర్ఘమైన నవ్వుతో అడిగాడు.

''అదిగో అదే వద్దన్నాను. పోనీ కదా అని అడుగున బడ్డ ఇంక్రిమెంటుని శాంక్షన్ చేయించాను. దీనివెనకాల నాకేం లాభం? అక్క సంసారం బాగుంటే నాక్కాదా. టింగర కబుర్లాడకు'' సుదర్శనం చిన్నబుచ్చుకుని అన్నాడు.

దాంతో శంకరంకి పెళ్ళాం చెప్పిన ఉపదేశం తల్లో కొచ్చింది. అయ్యయ్యా, అనుకుని ప్లేటు మార్చేడు. ''అబ్బెబ్బే, అదేం కాదు బావా, సరదాకన్నాను. హాస్యాలాడకూడదేంటి. నా హార్టీ థాంక్సయ్యా'' శంకరం నవ్వాడు అనేసి.

''నేనే నీకు థాంక్సు చెప్పుకోవాలి. నేనడిగిన దానికి ఎస్సంటే'' సుదర్శనం పుల్లవేశాడు.ఆ మాటకి శంకరం ఆలోచించకుండా, పెళ్ళాం చెప్పినట్లే ఎస్సెస్ అనేశాడు.

''సంగతి తెల్సుకోకుండా బుర్రూపేస్తే సరిపోతుందా?''

''ఏవిటో ఆ సంగతి?''

''అదే బావా, నా కజిన్ సిస్టర్, నీరజను నీ తమ్ముడు రఘురాంకిచ్చి పెళ్ళి చేద్దామని...'' ఆ మాటతో ఇల్లెగిరిపోయాలా నవ్వి...

''ఈ మాత్రం దానికేనా అంత పాలిష్! నీకన్నా నాకెవరున్నారు ఆప్తులు చెప్పు. నీరజ బుద్ధిమంతురాలు, సాంప్రదాయంగల కుటుంబంలోంచి వచ్చింది. చదువుకుంది. అందం అంటావా సంసారికి చక్కదనం ఎందుకు. కన్నూ, ముక్కూ తీరుగా వుంటే చాలు. ఇక పోతే, డబ్బంటావా, అదో చంచల లక్ష్మి. అదంతా తరువాత చూసుకోవచ్చును. ఆలస్యం చేయకుండా పెళ్ళి పనులు చూసుకో! అనేశాడు శంకరం.

ఇదంతా ఇంక్రిమెంటు మహాత్మ్యం! తిక్కశంకరయ్యా, అనే వాడిని బావని. ఆ తిక్కలో మంచే వుందన్నమాట అనుకుని, బావని అమాంతం మీద కెత్తేడు సంతోషం పట్టలేక.

''ఒరే బాబూ కాలో చెయ్యో మిగల్నీ... నీ సంతోషం సంతకెళ్ళ'' అంటూ పట్టువదిలించుకుని దిగిపోయాడు.

సుదర్శనం అక్కపక్కచూశాడు. ''ఎన్ని చెప్పినా వినిపించుకోని బావకి ఏం నూరిపోశావు. వెంటనే ఎస్ అనేశాడు''

''మీ బావకోపం తాటాకు మంటరా'' అంది నీలవేణి.

''ఓ పనైపోయింది, బావా!''

''ఈ తిక్కశంకరం బావతో ఓ పనైందనిపించేవన్నమాట'' నీలవేణి నవ్వుతూ అంది.

''ఏవిటే మళ్ళా మొదలెట్టేరా, అయితే పెళ్ళి కాన్సిల్''

''అదేం కాదండి మీ గొప్పని ఇమిడ్చి చెప్తున్నాడు తమ్ముడు'' నీలవేణి తిక్కశంకరంని ఎత్తింది మీదకు పొగడ్తలతో. ''అలాగా, అయితే ఓకే!'' ■

## జైహింద్! జై భారత్

అదృష్ట జాతకం మనది
భారతదేశంలో జననం
ఇక్కడ గంగమ్మ, కాశీ నొదలి
వెళ్ళలేనని బిస్మిల్లా ఖాన్
ఇక్కడ కబీరు దాసులు
పరమత సహన గానం
ఎక్కడ చూసినా మనకు
సమైక్యతా దివ్యవైభవం
కాశ్మీరంలో శ్రీ అమరనాథ్
మహారాష్ట్రలో శ్రీ పాండురంగం
బదరీ, శ్రీరంగనాధుల
తిరుమలేశుని, సౌరభం
పూరీలో శ్రీ జగన్నాధుడు
కలకత్తాలో కాళీమాత
వివేకానంద, శారదమ్మ
రామ్కృష్ణులు, పరిమళం
చీరకట్టు ప్రత్యేకతతో...
వివాహ మధుర గీతంతో...
శ్రీ గీతా రామాయణాలతో...
దేశ విదేశాలలో జైహింద్! జై భారత్.

ఎమ్.డి.అబ్దుల్ అజీజ్